తీయని కోరిక

కొల్లూరు
శ్రీ రామ మూర్తి

పార్కులో చుట్టు పక్కల ప్రజలంతా పలచ బడుతున్నారు. కాని ఆ పలకమీద పరధ్యానంతో వున్న పరోపకార శీలుడు మాత్రం పగటి పోకడను పసికట్టలేదు. తల చేతులలో దూర్చి తరుగులేని తలంపులతో. తగాదాలాడుతున్నాదా- తన్మయుని అంతరాత్మ.

సుమారు 7 గంటలయింది. ఆ విహ్వలుని ఆత్మ, ఆతనికీలా, సమాధానం చెప్పింది "ఇంతవరకూ వెలుగు ఇప్పటినుండి చీకటి. మళ్ళా వెలుగు రాకపోదు. ఇది ప్రకృతి పరివర్తన. విజ్ఞానులగు నీలాంటివాళ్ళు ఈ చిన్న విషయానికీలా గిజగిజలాడడం, ఉచితంకాదు" అని; అసలు తీయనికోరిక తీగల్లో తగుల్కొన్న, తరుణులకు ఈలాటిబాధ సహజమే అనుకొన్నాడా నవీన జ్ఞాని. (ప్రక్కనపరికించి) ఆహాఁ ఎంతహాయిగా పవ్వళించావయ్యా పుణ్యాత్మ, అన్నాడు. (పరవశంలో నిద్రిస్తున్న ప్రాణమిత్రుణ్ణి నిర్దేశించి) కాని అతనిమాటలు విన్న దెవరు. ఈలోకంతో సంమ్మంధంలేని నిద్రతో వున్నాడు "గోపి". పడుకొన్న నిన్నులేపి నేనేంచెయ్యాలి; నువ్వేనాసుఖపడు. అనుకొన్నాడా అభిజ్ఞుడు. ఆతని ఆలోచనతోపాటు కాలం కూడా తిరిగిపోతోంది 12 గంటలయింది. "టంగ్‌టంగ్" మంటూ శబ్దం చెవిలో ప్రవేశించింది. అరే చాలా కాలమయిందే. అనుకొని గోపీన్నిలేపి పోదాంపదా! (అన్నాడా వ్యక్తి). గోపీ (లేచి కళ్ళునలుము కొఁటూ కూర్చుని.) ఇంతవరకు లేపలేదేం మోహన్ (అతనివైపుచూసి) అసలునువ్వేదో ఆలోచిస్తూన్నట్టూంది, నాకుకూడా చెప్పరానిది గాబోలా విషయం (అన్నాడు.) ఆఁ ఏంలేదు. (అన్నాడు) మోహన్.

అసలు ఏమని చెప్పగలడు. గోపీతో స్నేహంముదిరిననాటినుండి, వాళ్ళయింటికి పోవడం ఆరంభించిన నాటినుండి, మోహన్‌లో తీయనికోరిక తలయెత్తింది తను యదార్థంగా ఉత్తమవ్యక్తిత్వం గల యువకుఁడు దానికి సాయం. బి. ఏ. ప్యాసయిన విద్యావంతుడు. తల్లిదండ్రులు చిన్ననాడే, విడిచారా అభాగ్యుణ్ణి. నాటినుండి తనగోల ఆలించినా, లాలించినా, గోపీ తలిదండ్రులే, అటువంటి వ్యక్తులకు తనకోరిక, కోపకారి కావచ్చు. ఆకోరిక మరేంకాదు, గోపీచెల్లి "రాధ"ఆతని ఆత్మప్రియ. ఆమెను పరిణయ మాడాలని అతనియాతన. అది అంత సమంజసం కాదేమోనని ఆతని వితర్కం. ఇటు వంటి విషయం, గోపీతో. తానెలా చెప్పగలడు, అందుకనే ఆతని ఆందోళన, అంతేకాదు. ఆతని తీయనికోరిక తీరని కోరికగా పరిణమిస్తోంది కొద్దిదినాల్లోనే. అందుకని ఆ ఆవేదన అనుక్షణం అభివృద్ధవుతోందా అమాయకుని హృదయంలో.

అసలు ఈమధ్య 15 రోజులనుంచి చూస్తున్నాను. నువ్వేదో విచారంగానేవున్నావు. పోనీ. ఇంటికి పోదాం (అన్నాడు గోపి నిల్చుని.)

ప్రజలంతా పరవశులై పవ్వళించారు. ప్రకృతంతా ప్రశాన్తంగావుంది. ప్రధానబాటలో ప్రాణస్నేహితు లిద్దరు ప్రజారాజ్య విషయాల్ని పరిష్కరిస్తూ నిష్క్రమిస్తున్నారు. ఆసమయంలో ఆ ఆర్తబాంధవులకేమో ఆర్తనాదం అందొచ్చింది. మోహన్ (అదిరిపడి) గోపీ! ఏదో అత్యాచారం జరగబోతున్నట్లుంది. పద అడ్డుపడదాం. (అనిచలాకీగా ఆధ్వని వచ్చినచోటుకి పోసాగాడు)

సరాసరి భవిష్యద్బాపగారి భవనాన్ని చేరారా చెలికాండ్రు. అసలాయింట్లోంచే వస్తోందాధ్వని. గోపి-(బాగా పరికించి) అరే ఎవరో స్త్రీకంఠం లాగుందే. (ఆలోచించి) పరిచిత కంఠమే మోహన్! ఉండుతలుపు తట్టిచూద్దాం. ఎవరూ పల్కలేదే ఏంచెయ్యడం మోహన్ అన్నాడు.

ఎందుకలా బెగులు పడతావు. కానివస్త నెదురుకోడానికి మనకి కండబలం కావసినంత వుందిగా. చిటికెలో తలుపులు చెదరగొట్టి చేయవల్సిందుంటే....

బోడిపులుల రెంట పడ్డ లేడిపిల్లలాగ వుందా అబల, నేను మింగుతానంటే నేను పీలుస్తానన్నట్లా పిల్లమీదకురుకుతున్నాయి. ఆపులులు. పాపం పక్కనున్న సింగప్పిల్లల్ని చూసుకోక పోయాయి ఆతృతచే. అదుర్వార కార్య

క్రమంనుండి ఆపగలిగారా నీచకీచకుల్ని. గోపీ (ఆవ్యక్తుల్ని పరికించిచూసి) ఆపిల్లను తనచెల్లి రాధగాను ఆ వ్యక్తులలో నొకణ్ణి తనకు కాబోయే బావగాను తెలుసుకొన్నాడు. ఆ సమయంలో అన్నగారైన ఆ ఆత్మాభిమాని అంతరాత్మ ఎంతప్రశాన్తంగా వుంటుందో రసికులకుచెప్ప నక్కరలేదుగదా! వివాహం కాకుండానే నీ విక్రమాన్ని ప్రదర్శించడానికి ఉపక్రమించావే శంకర్. ఛీ అన్నాడు. [కోపంసూచిస్తూ మోహన్] ఏదో పెడసర సమాధానం చెప్పబోయేడు శంకర్. ఛీ సిగ్గులేకుండా ఇంకా సమాధానంకూడానా? అన్నాడు మండిపడుతూ గోపి. శంకర్! నీ అభిమానం అంతనిశితమైందైతే ఇలాంటి దగ్గరకూడా నీకుసహాయకుడుండాలా? ఏంపనిచేస్తున్నావు అన్నాడు (ఏవగిస్తూ శాన్తమూర్తి మోహన్). ఆ(. నా భార్య నా సొత్తు. నా ఆస్తిని నాతోబాటు నా అనుయాయులు అనుభవించాలి: ఇది నాసిద్ధాన్తం. నా అనుయాయులు ఆనందించాలి ఇది నారాద్ధాన్తం, అన్నాడు. సగర్వంగా శంకర్.

పవిత్రమైన భారతనారిని, కాకుండానే తన భార్యగా ఆరోపించి, అవినీతి పాటించకుండా మహిళనో ఆటవస్తువుగా ఎంచి చిందులాడుతూన్న ఆ అభినవ క్రూరుణ్ణి హతమార్చేద్దామన్నంత ఆవేశం వచ్చిందా అభ్యుదయ కాంక్షి మోహన్‌కు. కాని అస్వతంత్రుడైన తానేమి చేయలేకపోయాడు, కాని గోపికి మాత్రం పరవశం వచ్చింది కోపంవల్ల. ప్రధానమయినంత మాత్రాన ప్రేయసి అయిందిరా! అన్నాడు.

నువ్వెవడివిరా! నన్నెదుర్కొడానికి ముందిక్కణ్ణుంచి పోతావా పోవా (అన్నాడు శంకర్). ఆనిశబ్దసమయంలో "చెడేల్" మని శబ్దం, అవ్యక్త ఘోష బ్రహ్మాండమయిన ధ్వని, బయలుదేరాయా భవనంలోంచి. అనుదిన శిక్షిత శరీరదార్ఢ్యంగల ఆసింగపు కొదమల క్రోధాగ్నిని. ఐక్కచిక్కిన నక్కలెన్ని వచ్చి ఆర్పగలవు. ఆ జిత్తులమారి శంకర్ రాధమీద కాంక్షకొద్దీ అత్యాచారం చేయకపోలేదు అది ప్రమాదకరం కాకపోయినా బాధాకరం మాత్రంకాకపోలేదు. అకుక్క లెక్కడపట్టి లాగాయో అక్కడే జరిగిందా ఆసినిపాతం. పవిత్రమైన ఆంధ్రమహిళా పరాభవాన్ని ఆ పరమేశ్వరుడు కూడా సహించలేక పోయాడు గాబోలు, అందుకనే ఆ సన్మార్గయాయులకా నిసీధ సమయంలో రక్షకభట సహాయాన్ని కలుగజేసాడు,

రాత్రి సుమారు 1 గంటఅయింది. గోపీ ఇంటిదగ్గర ఆందోళన అధిక మయింది. తల్లిదండ్రులు గాబరా పడుతున్నారు. పాపం సినిమాహాలునుండి వారికన్నా ముందు బయల్దేరా రాధవిష్యద్భార్యాభర్తలు. ఇంకారాక పోవడం చూస్తే ఆశ్చర్యంగా వుందా ముసలిదంపతులకు. ఏంతోచలేదు. పోనీ ఎదురు పంపుదామంటే గోపీ ఐనాలేడు ఇంటిదగ్గర. ఈలా "లజాగుజీ" పడుతూండగనే జట్కాబండీవచ్చి వీధివాకిట్లో నిల్చింది.

అరే! రిక్షాఎక్కి జట్కా దిగుతున్నారే? అన్నాడు, చిరునవ్వు నవ్వుతూ జరిగిన గొడవెరుగని జనకుడు.

హా(తెల్లవారేక అనంతశయనం ఎక్కించు నీ అందాల ముద్దుబిడ్డని. (అన్నాడు కోపపారవశ్యంలో ఒళ్ళెరుగని గోపి) ఆ మాటలు వినేసరికి ఆందోళన బయలుదేరిందా ముసలి హృదయాల్లో. దీపం తెచ్చి పరికించి చూసేసరికి హృదయకంపంకలిగించే భయంకరవ్రణంతో బాధపడుతున్న బాల రాధ కనిపించింది. ఆరాత్రిసీమలో పెద్ద ఆందోళన చెలరేగింది. ఇరుగు పొరుగు వారంతా వచ్చి జరిగిందంతా తెల్సుకొని ఆ ముసలాయన్ని పిల్చి "ఏమయ్యా! ఎంత మేనల్లుడయినా ఎంత కావల్సినవాడయినా ఇంతలాగ చొరవా యిస్తావా? పిల్లే అద్భుతగలకపోతే ఆ అమాయకురాలి అగచాట్లు ఏమని చెప్పాలి?" అంటూ తలోమాట నోటి కొచ్చినట్లల్లా ఆడి పోసి పోయారు. ఆత్మకృతాపరాధం, ఏంచెయ్యలేక వూరుకొన్నాడా ముసలి.

తెల్లవారుతోంది. రాధ మనసొత్తు కావచ్చు నన్నాక, తలిదండ్రాదుల కప్పుడప్పుడే కళ్లుతోంది. మోహన్ — [మొగం తుడుచుకొంటూ] తాతయ్యగారూ! అసలురాధ అర్ధరాత్రి వాళ్ళకేలా చిక్కిందో ఆమేడ కేలావెళ్ళిందో— ఎందుకు వెళ్ళిందో కాస్త మీరుతెలిస్తే?....

నేనేనాయనా ఈ కథకుకారకుణ్ణి మా అవిడనోట్లో శనున్నట్లు కాదంది. అయినా ఆదౌర్భాగ్యుడీలా మానవత్వంలేని వాడని నేనెరుగుదునా? నిన్న సాయింత్రం వచ్చాడు. రాధతో కలిసి తనకి సినీమా చూడాలని వున్నాదన్నాడు. కొత్తగా కాబోయే అల్లుడుకోరిన ఈ చిన్న కోరికని శివామని కాదంటే ఏమనుకొంటాడో అని సరే మేము కూడా వస్తామని చెప్పాను. సినిమా వదిలేసినతరవాత వాళ్ళిద్దరూ రిక్షాలో వస్తామన్నారు. రాధ మాతోనే

వస్తానంది. అయినా బలవంత పెట్టాము అందరమూ. ఆ రిక్షాని తిన్నగా వాళ్ళింటికి తిప్పించాడు. రిక్షావాడు ఆరెండో వాడట. పెళ్ళిపిలుపుల కోసం మా చెల్లి బావ చుట్టాల్ని పక్కాల్ని పిలవడానికని పోయారు. మో.... అంతేనా జరిగింది.

నిశాసమయంలో ప్రకృతిని ఆనందింప జేయడానికి వచ్చిన నవదుందుభిధ్వానాల్లాగ. ఆ వైక్లబ్యహృదయాల్ని ఉత్సాహతలూగిస్తూ, స్మృతిమ్రలేని మాటలా పీడితురాలి వదనార వింధంనుండి వెలువడు తున్నాయి. వాటిభావం పరికిస్తే ఆమె మోహాన్ని గాఢంగా ప్రేమించినట్లు అర్థమయిందచటి ఆప్తబాంధవులకు. మనస్విని ఐన మహిళ ఐహికానందాని కన్నా ఆముష్మికానందాన్నే ఆశిస్తుంది. అట్టివారికి రెండూ లభిస్తవి.

గాయపడ్డ పువ్వు ఘుమ ఘుమలాడి పరిమళిస్తూ వికసించింది. వాలిపోయిన తుమ్మెద వెల వెల పోయింది. తీయనికోరిక తీరె సూచనలు బయలుద్దేరాయా స్థిర సంకల్పుని హృదయ కమలంలో. ఆ పూవు తుమ్మెదల్నిచూసి ప్రకృతంతా పరవశం పాలయింది. అభినవ యువకలోకానికా సంఘటన ఆదర్శ ప్రాయమయింది.

ఉరుములు—మెరుపులు

ప్రతి స్థానంలో పోటీ చేస్తున్న అభ్యర్థులను సమావేశపరచాలని

—శ్రీసేన్ సలహా.

జాగ్రత్త సుమండీ ! మా సలహా

*   ♦

ఫజల్ఆలీ కమిషన్ నివేదిక ప్రకటనలో విలంబన సంభవము—

పండిట పంత్ సూచన

విలంబన మాత్రమే అయితే ఫరువాలేదు.

*   *

బహు భార్యాత్వము నిషేదించాలి. బహు భర్తృత్వాన్ని నిర్ణయించాలి. అదే విరుగుడు.

పాకిస్తానులో మహిళల కొత్త ఉద్యమము—   పత్రికా వార్త.

దెబ్బకు దెబ్బ ! విరుగుళ్ళు ఒక్కొక్కసారి పనిచేయవు.

*   *

"అందాల సీమలో అందం కరవు." తమ సౌందర్య ప్రదర్శనకు కేరళ మహిళల నిరాకరణ—

అందాల పోటీలు విరమించటానికి ఇదే విరుగుడు.

*   *

యువకులకు నాయకత్వంలో తగిన శిక్షణ నివ్వడమే కర్తవ్యము.

వీలైనంతవరకు నాయకులసంఖ్య హెచ్చకుండా చూడటమే.

*   *

ఉపాధ్యాయులకు విద్యార్థుల హితవు.

"పొగ తాగవద్దు" వారి హితవు. గుడ్డొచ్చి పిల్లనెక్కిరించిందా !